LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు    సంపుటి : 70 సంచిక : 26    25.6.1999 శుక్రవారం    12 పేజీలు    విడిప్రతి: రూ.2.00లు    జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




WALKER JEANS FACTORY SECONDS

Rs. 499 కేవలం 250/- మాత్రమే

(40 Colours in Tight and Parallel Fits)

కాలేజీలు పునప్రారంభించిన సందర్భంగా స్టూడెంట్స్ కొరకు ఈ అవకాశం 10.7.99 వరకు పొడిగించబడినది.

ఫ్యాషన్ క్లబ్ / G.T. రోడ్డు, RTC దగ్గర, నెల్లూరు


సరిహద్దుల్లో దేశం కోసం త్యాగం

## రాష్ట్రంలో అధికారం కోసం ఆగం

దేశ సరిహద్దులలో పాకిస్తాన్ ముష్కరులకు భారత సైనికులకు మధ్య వీరోచిత పోరాటం జరుగుతుంటే - రాష్ట్రంలో మాత్రం తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల మధ్య హీనమైన పదవీ రాజకీయ సమరం ముమ్మరంగా జరుగుతూంది. దేశ సార్వభౌమత్వాన్ని సవాల్ చేసే తీరులో శత్రువులు దురాక్రమణ చేస్తున్న సమయంలో, మాతృభూమి పరిరక్షణలో యావత్ జాతి ఐక్యమై వీరజవానుకు అండగా నిలవాల్సిన తరుణంలో నీచమైన పదవీ రాజకీయాలకు తమ శక్తిని వెచ్చించడం దేశ ద్రోహంతో సమానమనే నిజం మన రాజకీయవాదుల గ్రహింపుకు రావడం లేదు. మన నేతల సంస్కారం ఇది!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు వేరే ధ్యాస లేదు; ఆలోచన లేదు. ఉదయం నుంచి రాత్రి వరకు పార్టీ ఆఫీసులోనే కాలం గడుపుతున్నారాయన. రేపటి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని తిరిగి గెల్పించి, తాను ఆంధ్రప్రదేశ్‌కు శాశ్వత ముఖ్యమంత్రిగా స్థిరపడడానికి ఏమి చేయాలా అన్న తర్జన

### బుజ్జగింపుల్లో `బాబు`
### గిల్లికజ్జాల్లో కాంగ్రెస్

భర్జనలతోనే కాలం గడిచి పోతున్నది. జిల్లాల వారీగా, నియోజక వర్గాల వారీగా ఆయన సేకరించిన రాజకీయ సమాచారం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఏ ఏ నియోజక వర్గాలలో ఏమేమి చేస్తే పార్టీ గెలుస్తుంది అన్న పరిశీలన చాలా సమగ్రంగా జరిపించారు చంద్రబాబు. వాటిని దగ్గర పెట్టుకొని, మంత్రులను కూలేసిగంటల పర్యంతం పాఠాలు చెప్తున్నారు. ఏయే మంత్రి ఏయే ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఎవరెవరిని పిలిపించాలి; ఎవరితో ఎట్లా మాట్లాడాలి అన్న వివరాలు ఆయన చెప్తున్నారు.

ముఖ్యమంత్రి దగ్గర వుండే సమాచారం చూసే కొద్దీ మంత్రులకు వణుకు పుడుతున్నది. తమ జాతకాలను అంత నిశితంగా ముఖ్యమంత్రి అధ్యయనం చేసి వుండడం వారికి ఆందోళన కల్గిస్తున్నది. ఆయన చెప్పింది వినడం తప్ప ఎదురు ప్రశ్నించే సాహసం ఎవరూ చేయడం లేదు. చంద్రబాబు రెండవసారి అధికారంలోకి వస్తే మాత్రం తాము ఆయన వద్ద బానిసలుగా పడివుండక తప్పదని ప్రతి తెలుగునేతా

కొరవ 13వ పేజీలో

ఆశ్రమంలో ఆడపిల్లలతో నృత్యాలు, విస్కీ సీసాలు...

## ప్రేమానందస్వామిపై పోలీసుకెందుకంత ప్రేమ?

గత రెండు వారాలుగా జమీన్‌రైతు చేస్తున్న ఆగం భరించలేక, ఎట్టకేలకు, చిట్ట చివరకు ప్రేమానందస్వామి విషయంలో కొద్దిగా కదలిక చూపుతున్నది పోలీసు యంత్రాంగం. ఆ నీచుడిపై కిడ్నాప్, మానభంగం నేరారోపణ చేసిన యువతి నుండి 21తేది ఐదవ టౌన్ ఎస్‌ఐ విజయభాస్కర్ ప్రాథమిక సాక్ష్యం రికార్డు చేశారు. ఎందరో అమాయక గృహిణులను మోసం చేసి, వారి జీవితాలతో ఆటలాడుకున్న ఒక దౌర్భాగ్యుడి దుర్మార్గాలు కథలు కథలుగా పత్రికలలో వచ్చిన తర్వాత కాని పోలీసులో చలనం లేకపోవడం నిజంగా గర్హించవలసిన విషయం. జమీన్‌రైతు సాహసించి, చొరవ చూపి, తిట్ల జడివాన కురిపించబట్టి ఈ మాత్రమైనా కదలిక వచ్చింది కాని, లేకుంటే ఈ కేసును మొగ్గలోనే త్రుంచివేసి వుండేవారు పోలీసులు.

ఐదవ టౌన్ ఎస్‌ఐకి ప్రేమానంద స్వామి చేసిన అత్యాచారాలన్నింటినీ సవివరంగా విన్నవించింది - ఆ యువతి. ఆమె సాక్ష్యం ఆరు పేజీలకు సరిపడా వచ్చిందట.

ఆమె చెప్పిన సాక్ష్యంలో ప్రధానమైనది - ప్రేమానందస్వామికి, ఇటలీ వాసులకు మధ్య

### డాక్టర్ భార్య
### ఆత్మహత్య బెదిరింపు

ఏదో తెలియని గూడు పుఠాణి వున్నదన్న మాట నిజం. ఇటలీ నుంచి ఇద్దరు యువకులు, తమ గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి తరచు ఆశ్రమానికి వచ్చేవారన్న సమాచారం ఈమె స్టేట్‌మెంట్‌తో ధ్రువపడింది. అయితే వారు ఎందుకు వచ్చేవారో,

కొరవ 19వ పేజీలో


100% Result in VII Class

# VR CHILDREN'S ACADEMY

Recognised by the Govt. of A.P.

V.R. HIGH SCHOOL CAMPUS, NELLORE. Ph: 336644

## OUR TOPPERS



K. SREEKRISHNA CHAITANYA
Marks 497/600

S. SATYA RUPA 471/600

B. HARSHAVARDHAN 467/600

## PLAY CLASS TO X CLASS

- New Academic Plan.
- 30 Students in every Class.
- Well Experienced staff.
- Special Care for average & below average students.
- Dance, Karate and Yoga for the All round development of the Child.
- FULLY EQUIPPED COMPUTER LAB

Admissions are in Progress

# సణుగుడు

* చేసిన తప్పులు కోపంతో ఒప్పులు కావు!

నెల్లూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గారు జమీన్‌రైతుపైన కారాలు, మిరియాలు నూరుతున్నట్లున్నారు. చాలా కోపం వచ్చినట్లుంది ఆయనకు మాపైన! జిల్లా స్థాయిలో ఎస్‌పి పదవి చాలా ఉన్నతమైనది. వందల మంది పోలీసులు నిత్యం సెల్యూట్ కొట్టే ఉద్యోగం! ఎమ్మెల్యేలు, మంత్రులు సైతం వినయంతో వ్యవహరించే హోదా! సాధారణ ప్రజల

**డోలేంద్ర**

సంగతి ఇక చెప్పనే అవసరం లేదు - వంగి దండం పెట్టక తప్పదు. గొప్పలు చెప్పడం, ముఖస్తుతి చేయడం తప్ప మీరు చేసింది, చేసేది తప్పు అని ముఖాన చెప్పగల సాహసానికి ఎవరూ పూనుకోరు. ఆ "దుర్మార్గం" మా వ్రాతలలో కన్పించినట్లుంది ఆయనకు! పొగడ్తలు విని విని మత్తుపై పోయిన హృదయం చిన్నపాటి విమర్శకే ముల్లుగుచ్చు కున్నట్లు తల్లడిల్లి పోయింది. అందుకే మాపై అంత కోపం. "హైదరాబాద్‌లో వున్నప్పుడు నాకు ఎంతో మంచి పేరు వుండేది; నెల్లూరులో మీరు మాత్రం ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తున్నారు; కొంచెం చూసి వ్రాయండి" అని వ్యాఖ్యానించారాయన!

ఇక పోలీసు అధికారిని పనిగట్టుకొని విమర్శించడం మాకేమీ సరదా కాదు; విలేఖరి కలం కంటే పోలీసు లాఠీ గట్టిదన్న నిజం మాకు బాగా తెలుసు. కాని అధికారి ఎంత పెద్దవాడైనా - తెలిసి తప్పులు చేస్తుంటే విమర్శించడం తప్పా? నా దృష్టిలో మాత్రం కాదు. పోలీసు అధికారులు తినే తిండి, వేసుకునే చొక్కా, తిరిగే కారు, అనుభవించే హోదా ప్రజల స్వేదం ఫలితమే! వారు ప్రజలకు మాత్రమే బాధ్యులుగా వుండాలి; ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి! ఆ గతి తప్పినప్పుడు వారిని నిలదీసే అధికారం, స్వేచ్ఛ ప్రజలకు వుంది; వుంటుంది.

ఎస్‌పిగారు మాపైన కష్టపడడానికి మూడు వార్తలు కారణం. పెళ్లికి చందాలు దండడం మొదటిది; మాజీ ఎమ్మెల్యే కెవి. సుబ్బారెడ్డిపై అన్యాయంగా చీటింగ్ కేసు బనాయించడం రెండవది; నడివీధిలో ఉరితీయవలసినంత ఘోర పాపానికి ఒడిగట్టిన ప్రేమానందస్వామి వంటి దుష్టుర్ని కుర్చీలో కూర్చోబెట్టి మర్యాద చేయడం మూడవది. ఈ మూడు తప్పులూ ఇప్పటికీ తప్పులేనని నా నమ్మకం. ఎస్‌పిగారు కోపగించుకున్నంత మాత్రాన అవి ఒప్పులు కావు; కాబోవు. ఇంత పెద్ద పోలీసు యంత్రాంగానికి అధిపతి అయిన వ్యక్తి

తరువాయి 13వ పేజీలో

# విశ్వపాత్రికేయుడికి రామానాయుడు పురస్కారం

జమీన్‌రైతు వ్యవస్థాపకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు గారి జయంతి సభ ఈసారి ఒక నెల ఆలస్యంగా జరుగుతూంది. జూలై 5తేది సాయంత్రం టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నామీ జయంతి పండుగ. ఆలస్యానికి కారణం - జయంతి సత్కారం స్వీకరించబొయ్యే వారికి అనువైన తేదీలు లభించక పోవడమే!

ఈసారి రామానాయుడు అవార్డు - ఇండియా టుడే ఆంగ్ల పక్షపత్రిక మాజీ సంపాదకుడు శ్రీ ఎస్. వెంకటనారాయణ్ స్వీకరించబోతున్నారు. తెలుగు జర్నలిజంలో ఉద్దండులైన జర్నలిస్టులతో పాటూ, ఇంగ్లీషు భాషా పాత్రికేత్వంలో ఉన్నతికి వచ్చిన తెలుగువారిని సత్కరించడం జమీన్‌రైతుకు అలవాటే. గతంలో హిందు మామిడిపూడి పట్టాభిరామ్, యుఎన్‌ఐ సీతారాం, టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రసాదరావు, హిందు పద్మనాభరావు వంటి వారు ఈ కోవలో రామానాయుడు సత్కారం అందుకున్నారు.

ఈ ఏటి సన్మానగ్రహీత శ్రీ వెంకటనారాయణ్ భారతదేశంలోనే పేరు పొందిన పాత్రికేయుడు. పదహారణాల తెలుగువాడు. కరీంనగర్ జిల్లా కమలాపురం ఆయన జన్మస్థలం. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్న సామెత వెంకట నారాయణ్ విషయంలో అక్షర సత్యం. విద్యార్థి దశలోనే ఆయన బ్యాచులర్ ఆఫ్ జర్నలిజం కోర్సులో షోయబుల్లాఖాన్ పేరిట బంగారు పతకం అందుకున్నారు.



కాలేజి నుంచి బయటకు వచ్చీరాగానే జర్నలిస్టుగా జీవితం ఆరంభించారాయన. మొదటి ఛాన్సు - చాలా విలువైనది. అహమ్మదాబాదులో టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టర్ అయ్యారు. ఏడేళ్ల తర్వాత లండన్ నుంచి వెలువడే ప్రపంచ ప్రఖ్యాత పత్రిక - "ది సండే టైమ్స్" సంపాదక వర్గంలో స్థానం లభించింది; 3 ఏళ్ల తర్వాత అమెరికా పత్రిక - "ది బోస్టన్ గ్లోబ్" విలేఖరిగా నియమితులైనారు. 1976నుంచి 1979వరకు అలనాటి ప్రఖ్యాత ఆంగ్లపత్రిక "ఆన్ లుకర్" సంపాదకత్వం నిర్వహించారు. తర్వాత "ఇండియాటుడే" ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా బాధ్యత స్వీకరించి, సీనియర్ ఎడిటర్‌గా ఉన్నతి సాధించారు. ఢిల్లీలో ఒక చిన్న పక్ష పత్రికగా ప్రారంభమైన "ఇండియాటుడే" ఈనాడు దేశ వ్యాప్తంగా ఎంతో విలువ, గౌరవం, ప్రతిష్ఠ సంతరించుకోవడంతో వెంకటనారాయణ్ కృషి ఎంతైనా వుంది.

1984లో ఇండియాటుడే వదిలేసి, సిండికేటెడ్ జర్నలిస్టుగా ఢిల్లీలో స్థిరపడ్డారాయన. ప్రపంచంలోని పలు పత్రికలు, రేడియోలు, టెలివిజన్ ఛానల్లకు ఇండియా సమాచారం అందిస్తున్నారు. సౌదీ అరేబియాకు చెందిన 'అరబ్ న్యూస్', శ్రీలంక పత్రిక 'ది ఐలాండ్', బంగ్లాదేశ్ మ్యాగజైన్ 'హాలిడే'లకు ఆయన భారత ప్రతినిధి. లండన్‌కు చెందిన 'ఇండిపెండెంట్ టెలివిజన్ న్యూస్', అమెరికాలోని 'ఎన్‌బిసి టెలివిజన్', ఆస్ట్రేలియాకు చెందిన 'ఛానల్ 7" టివిలకు ఆయన ఢిల్లీ విలేఖరి. ఆఫ్రికా, లండన్‌లకు చెందిన మూడు రేడియో కేంద్రాలకు కూడా

తరువాయి 13వ పేజీలో




శ్రీ ఇసనాక నారాయణరెడ్డి గారు
నార్త్‌మోపూరు
మరణం : 19.6.1999

ఉత్తరక్రియలు : 30.6.99 బుధవారం రాత్రి నిలుపు
1.7.99 గురువారం ఉదయం ఎత్తుదేవు

## అశ్రునివాళి

మా ఆప్తబంధువు, మా శ్రేయోభిలాషి,
మా పురోభివృద్ధికి కారకులైన

## శ్రీ ఇసనాక నారాయణరెడ్డి గారు

19.6.99 తేదీన స్వర్గస్థులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్న...

**ఏలూరు మోహనరెడ్డి**
**మరియు కుటుంబసభ్యులు**
ఇందుపూరు

# హోటల్ శివప్రియ
ఏ.సి.

పొగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోన్లు : 327111, 327112, 327113, 327114



25.6.1999 తేది

11వ

వార్షికోత్సవ

శుభసందర్భంలో




ఆహ్లాదకరమైన వాతావరణం, అన్నింటికి అందుబాటులో, టౌన్‌కు సెంటర్లో, అన్ని వసతులు కలిగిన
మా శివప్రియ మీ సేవకై పునరంకితమయ్యింది.
నెల్లూరులో మరే హోటల్‌లోను లేని ఇండోర్ పార్కింగ్ సౌకర్యం అదనపు ఆకర్షణ.



## రండి, ఆతిథ్యం స్వీకరించండి

24 గంటలూ వేడినీటి సదుపాయము, ప్రతిరూముకు స్టార్ టి.వి. కనెక్షన్, లిఫ్ట్ సౌకర్యము



చెరుకుపల్లి పిచ్చిరెడ్డి
వ్యవస్థాపకులు

చెరుకుపల్లి పద్మనారాయణరెడ్డి
మేనేజింగ్ పార్ట్‌నర్

# 100% VICTORY IN CBSE X CLASS

# BALAJI LOCKERS EDUCATIONAL ACADEMY

## (NELLORE CENTRAL SCHOOL)

ROHINI NAGAR, OPP: APOLLO HOSPITAL, NELLORE - 524 004. Ph: 321725.

**Hearty Congratulations to our Students**
**(After we took over the Management)**
**For Their 100% Success in CBSE -- X Class Examinations 1999**



**1997-98 -- Xth Class**
**TOPPER**
**S. ALEKYA 409/500 (82%)**



**1998-99 -- Xth Class**
**TOPPER**
**RENU CHITORA 425/500 (85%)**

STUDENTS APPEARED : 28
STUDENTS PASSED : 28
DISTINCTION : 9
FIRST CLASS : 19

- Only School in Nellore Town with CBSE Syllabus (E.M. Only) From K.G. to X Class with Hostel Facility.
- Hi-Tech Bus facility for Day Scholars.

**ADMISSIONS ARE IN PROGRESS**

Chairman
Smt. V. Lakshmi Pardhasaradhi

CONGRATULATIONS TO INTER STUDENTS ON THEIR SUCCESS IN EXAMINATIONS.
YOUR SEARCH FOR EXCELLENCE ENDS HERE.

# BALAJI LOCKERS DEGREE COLLEGE FOR WOMEN

ROHINI NAGAR, OPP. APOLLO HOSPITAL, NELLORE-4, PH : 321725, 325620.

APPROVED BY A.P. STATE COUNCIL OF HIGHER EDUCATION, HYDERABAD, UNDER AFFILIATION TO S.V. UNIVERSITY, TIRUPATI

**ADMISSIONS ARE IN PROGRESS**

**COURSES OFFERED** (ENGLISH MEDIUM ONLY)

**B.Sc.,**
- Computer Science, Maths, Statistics
- Computer Science, Maths, Physics
- Micro Biology, Bio Chemistry, Chemistry

**B.Com.,**
- Computer Applications

**FACILITIES**
- Highly Experienced Faculty
- Fully Equipped Laboratories
- Hostel Facility in Same Campus
- Hi-Tech Bus Facility for Day Scholars
- Special Classes for
  - Communicative Skills
  - Competitive Skills

*ALL COURSES IN ENGLISH MEDIUM ONLY*

Smt. V. Lakshmi Pardhasaradhi
Chairman

# నెల్లూరు గుబ్బళ్లు

## విశ్లేషకుడు

### జనార్దనరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి 27తేది ఒంగోలులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే స్థానిక సంస్థల సదస్సులో పాల్గొంటారు. 30తేది నుంచి జిల్లాలో ఆయన పర్యటన మొదలై 6తేది వరకు సాగుతుంది. 1తేది వెంకటగిరి, 2తేది గూడూరు, 3తేది నెల్లూరులలో వుంటారు. 4,5 తేదీల్లో పిసిసి అధ్యక్షుడు వైఎస్. రాజశేఖరరెడ్డితో కలసి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే సభల్లో మాట్లాడుతారు. 6తేది వాకాడులో వుండి, 7తేది బాపట్లలో పర్యటించి 8తేది హైదరాబాద్ చేరుకొంటారు.

### వైఎస్. రాజశేఖరరెడ్డి

పిసిసి అధ్యక్షుడు డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి 4తేది ఉదయం నెల్లూరు వస్తున్నారు. సూళ్లూరుపేట, మేనకూరు, నాయుడుపేట, వెంకటగిరి, డక్కిలి , రాపూరు . సైదాపురం, గూడూరు, మనుబోలు చూసుకొని రాత్రికి నెల్లూరు చేరుతారు. 5తేది ఉదయం నరుకూరు, నార్తురాజుపాళెం, అల్లూరు, బోగోలు, ఉదయగిరి, కావలి సభల్లో మాట్లాడుతారు. 6తేది ఒంగోలు జిల్లా పర్యటన మొత్తం రథయాత్రలే! ఒక్క నెల్లూరులో మాత్రం బహిరంగ సభ జరుగుతుంది.

ఈ పర్యటనలో ఒక్క ఆత్మకూరు నియోజక వర్గం మొత్తం వదిలేశారు; తతిమా పది నియోజక వర్గాలూ టచ్ చేస్తున్నారు. ఆత్మకూరుకు సంబంధించి హసనాపురంలో సభ పెట్టారు. డాక్టర్ సుందరరామిరెడ్డి, కాని ఆనం సంజీవరెడ్డిగారు జోక్యం చేసుకొని, దాన్ని రద్దు చేయించారట. ఆత్మకూరులో తను తప్ప మరే కాంగ్రెస్ వాదీ రాజకీయం నడపడానికి వీలులేదని శాసిస్తున్నారు సంజీవరెడ్డి గారు. పార్టీలోకి వచ్చి పది రోజులు కాలేదు - అప్పుడే చిడి మొదలు పెట్టాడాయన. పుట్టుకతో వచ్చిన బుద్ధి కదా - మధ్యలో ఎట్లా మారుతుంది?

### మాగుంట నగర్ వివాదం

సంతపేట మెట్ల రేవు ప్రాంతంలో మాగుంట నగర్ బోర్డు తొలగింపు వివాదంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులుపై ఆ ప్రాంత మహిళలు కొందరు దాడిచేసి కొట్టారు. ఆరేళ్లుగా ఉన్న మాగుంటనగర్ బోర్డును తొలగించి, అక్కడ కమ్యూనిటి హాల్ కట్టాలన్నది కప్పిర ఆలోచన. దీంతో ఆ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలు ప్రమిద శీనయ్య, రత్నంలకు, బిజెపి కౌన్సిలర్ కప్పిర శ్రీనివాసులకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. దాదాపు 30 మంది మహిళలు శ్రీనివాసులుపై దాడికి దిగారు. సమాచారం పోలీసులకు అందడంతో ఇరు వర్గాలను స్టేషన్‌లో ఉంచారు. దీంతో ఇటీవలే హత్యకు గురైన పట్టణ బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి భార్య, ప్రస్తుతం బిజెపి జిల్లా కార్యదర్శి లక్ష్మి ఆధుమేషూల మీద అనుచర బృందంతో స్టేషన్‌పై దాడి చేసి కప్పిర శ్రీనివాసులను విడిపించుకొని పోయింది. కేసులు, గీసులు వద్దు మాకు చేతనైంది మేం చేస్తాం. దమ్ముంటే అడ్డుకోండి అంటూ పోలీసులపై ధూం, ధాం అంటూ మండిపడింది. మాగుంట నగర్ బోర్డు తొలగింపును అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రం జామీను ఇచ్చే వాళ్లు లేక పోలీసు స్టేషన్‌లోనే ఉంచేశారు - దీంతో కొంత మంది మహిళలు కళ్యాణి ఫిలింస్‌కు పోయి, జరిగిన విషయం చెప్పబోతే, మాకేం సంబంధం లేదంటూ మాగుంట శీనయ్య పిఎ ఒకాయిన బాత్‌రూంలోకి దూరి తలుపేసుకున్నాడట. సుబ్బరామిరెడ్డి మీద అభిమానంతోనే బోర్డు తొలగింపును అడ్డుకున్నామని మొర పెట్టుకున్నా, వినకుండానే బయటకు తోసేశారట. వారి దయనీయ పరిస్థితి చూసి, మాగుంటపై ఉన్న వారి అమాయక భక్తికి జాలిపడి పట్టణ సిఐ రమణారావు దయతలచి వారిని కూడా వదిలేయమని చెప్పాడట.

మాగుంట సంస్థానం రాజకీయాలకు కేంద్రస్థానమైన కళ్యాణి ఫిలింస్ కార్యాలయం ఒకప్పుడు అధికార, అనధికార ప్రముఖులతో కళ, కళలాడుతుండేది. జిల్లాలో ముఖ్యంగా టౌన్‌లోని పోలీసు యంత్రాంగంలో డిఎస్పి స్థాయి మొదలు కానిస్టేబిల్ వరకు గేటుల వద్ద చేతులుకట్టుకొని మాగుంట ప్రతినిధుల ఆదేశాలకోసం పడిగాపులు గాచేవాళ్లు. జీ హుజూర్ అంటూ సలాం చేసి గులాము లయ్యేవాళ్లు. ఆఫీసు ప్యూను కూడా ఫోన్‌లో పోలీసులకు ఆదేశాలు ఇచ్చేవాడు. కుక్కలని కుండేళ్లు తరుముకున్న సామెతగా ఒక్క వెలుగు వెలిగిన మాగుంట సంస్థాన రాజకీయ స్థావరమైన కళ్యాణి ఫిలింస్‌లో ఈనాడు పలకరించే దిక్కు లేక పోవడం బాధాకరం. మాగుంట సుబ్బరామిరెడ్డి లేకపోయినా ఆయన్ను ఆరాధించే వాళ్లున్నా, వారిని ఇబ్బందుల్లో ఆదుకునేవారు లేకపోవడం దురదృష్టం.

### బాలచెన్నయ్యకు పదవి

ఇఫ్కో మాజీ ఛైర్మన్ బాలచెన్నయ్య జిల్లా కాంగ్రెస్ ఎస్‌సి, ఎస్‌టి సెల్ కన్వీనర్‌గా నియమితులయ్యారు. ఇది మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి వర ప్రసాదం. ఇఫ్కో ఛైర్మన్‌గా వైదొలగిన నాటి నుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా వున్న బాల చెన్నయ్య చేయగలిగితే ఇప్పుడు చేతి నిండాపని. బాలచెన్నయ్యకు అందర్నీ కలుపుకు పోగల మాటకారితనం ఉంది. గత పదవీకాలపు భేషజాల అవశేషాలు పూర్తిగాలేని వ్యక్తి. విద్యాధికుడు అవసరానికి మించి వినయ విధేయతలను ప్రదర్శించే నేర్పు, అసహనాలను భరించగల ఓర్పు ఉన్న వ్యక్తి. అందువల్లనే కొత్త పదవిలో బాలచెన్నయ్య రాణిస్తాడన్న విశ్వాసం ఉంది బెస్టాఫ్ లక్!

**జమీన్‌రైతు**

## ఆహ్వానం

జమీన్‌రైతు స్థాపక సంపాదకుడు
నెల్లూరు వెంకట్రామానాయుడు గారి
**జయంతి సత్కారం**

1999 జులై 5 తేది సాయంత్రం
6.30 గంటలకు నెల్లూరు
టౌన్‌హాలులో జరుగుతుంది.

ఇండియా టుడే ఆంగ్లపత్రిక
మాజీ సంపాదకుడు
**శ్రీ ఎన్. వెంకటనారాయణ్**
సమకాలీన జర్నలిజంపై ప్రసంగించి
రామానాయుడు అవార్డు
స్వీకరిస్తారు.

**శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి**
మాజీ పార్లమెంట్ సభ్యులు
సభ సధ్యక్షిస్తారు.

**శ్రీ పరసా వెంకటరత్నయ్య**
రాష్ట్ర సాంకేతిక విద్యామంత్రి
ముఖ్య అతిథిగా విచ్చేస్తారు.

ఇదే సభలో
నెల్లూరు జిల్లా పారిశ్రామిక
ప్రగతికి సోపానం వేసిన

**శ్రీ పి. ఓబుల్‌రెడ్డి**
ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్,
ఇండోనేషనల్ లి.

జమీన్‌రైతు సత్కారిస్తుంది.
జమీన్‌రైతు హితులు, పాఠకులు
ఈ సభకు విచ్చేయమని
మా ఆహ్వానం.

... జమీన్‌రైతు కుటుంబం

WITH BEST COMPLIMENTS FROM

**Dr. C.V. Raman**
***(E.M.) High School***

**Dr. C.V. Raman**
***(T.M.) High School***

**Dr. C.V. Raman**
***Primary School***

**Saraswathi Nagar, Dargamitta, Nellore.**
**Ph: 328977, 338869**

**Dr. C.V.Raman Residential School & Junior College**
**Z.P.Colony, Nellore.**

**SUPRAYOGA RESIDENTIAL HIGH SCHOOL & JUNIOR COLLEGE**
**NARASIMHAKONDA, NELLORE RURAL.**

వివరములకు సంప్రదించండి: **కె. మధుసూధన రెడ్డి,** కరస్పాండెంట్



శ్రీమతి సోనియా గాంధీ

**ఆనం వివేకానందరెడ్డి**
ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఛాంబర్ అధ్యక్షులు
కార్యదర్శి
పి.సి.సి. స్థానిక సంస్థల అధ్యయన కమిటీ

# రండి! కదలి రండి!!



వై.యస్. రాజశేఖర్‌రెడ్డి
పి.సి.సి. అధ్యక్షులు



నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి

స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన నిధులు విధులు ఇవ్వకుండా కాలయాపన జరుపుతూ, మహాత్మగాంధీ, రాజీవ్‌గాంధీలు కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని, స్థానిక సంస్థల స్వయంపోషకత్వాన్ని కాలరాస్తూ తెలుగుదేశం ప్రభుత్వం స్థానిక సంస్థల పట్ల వివక్షత చూపుతోంది. ఈ వివక్షత, పక్షపాత ధోరణులను ఎండగట్టి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలకు ఏ విధమైన హక్కులు ఇవ్వాలనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ ఏలుబడిలోని స్థానికసంస్థల ప్రతినిధులను ఏకంచేసి **ఈ నెల 27వ తేదిన ఒంగోలు**లో పి.సి.సి. అధ్యక్షుడు డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి సారధ్యంలో జరుగనున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్థానికసంస్థల సదస్సుకు హాజరై మీ సంఘీభావాన్ని ప్రకటించండి. ఈ సదస్సుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మేయర్లు, కార్పొరేటర్లు, మునిసిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, M.P.P.లు, Z.P.T.C.లు, M.P.T.C.లు, సర్పంచ్‌లు, తదితర ప్రతినిధులు హాజరు కావలసిందిగా కోరుచున్నాము.

## ముఖ్యఅతిథులు

**గౌ. శ్రీ మణిశంకర్ అయ్యర్**
ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి
కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థానికసంస్థల ఇన్‌చార్జి

**గౌ. శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి**
మాజీ ముఖ్యమంత్రివర్యులు

**గౌ. శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి**
మాజీ పార్లమెంటు సభ్యులు, ఒంగోలు

**సభాప్రాంగణం**
మాగుంటసుబ్బరామిరెడ్డి ప్రాంగణం
**ఒంగోలు**
27.6.1999 తేది
సమయం ఉదయం 8 గంటలకు

గమనిక ప్రతినిధులు తమ ధ్రువీకరణ పత్రం లేదా డిసిసిలు ధ్రువీకరించిన అనుమతి పత్రములు తీసుకొనిరావలెను.


# సంఘమిత్ర జూనియర్ కాలేజ్ & హై స్కూల్

మదర్ థెరిసా రోడ్, స్పిన్నింగ్ మిల్లు ప్రక్కన, నెల్లూరు, ఫోన్స్: 324525, 324311, 336525

**1998 - 99 SSC TOPPER**



ANEES SALMA
530 / 600

**S.S.C. 1998 STATE 3rd RANK**



Ch. SESHUMADHAV
556 / 600

## 1999 INTER TOPPERS

M.P.C.



P.A. SARASWATHI
916/1000

Bi.P.C.



Ch. MADHUSUDAN
877/1000

M.E.C.



P. KARTHIK
827/1000

C.E.C.



Sk. SHAHIN
833/1000

**అడ్మిషన్లు జరుగుచున్నవి**

కరెస్పాండెంట్
కోడూరు రవీంద్రరెడ్డి
M.A., (Lit.), B.Com., B.L., M.Ed.,

# నెల్లూరుసంగతులు

4వ పేజీ తరువాయి

వద్ద నుంచి దరఖాస్తులు కోరుతున్నారు. ఆసక్తిగల వారు తమ దరఖాస్తులను జూన్ 30తేదీలోగా జిల్లా రెవిన్యూ అధికారికి పంపుకోవాలి. శిక్షణ జూలై 1తేది కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమవుతుందని, జిల్లా కో ఆర్డినేటర్ ఎస్‌హెచ్. శ్రీనివాసరావు చెప్పారు.

## డ్రైన్ల భూసేకరణకు కోటి 10 లక్షలు

జిల్లాలో చేపట్టనున్న 11 మీడియం డ్రైన్ల భూసేకరణకు 110లక్షల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. వీటిలో డ్రైన్లకు సంబంధించిన భూసేకరణకు టెండర్లు పిలుస్తారు. ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో తుఫాను పునర్నిర్మాణ పథకం క్రింద 13 కోట్ల 50 లక్షలతో 11 మధ్య తరహా డ్రైన్ల మరమ్మత్తు పనులు చేయించ వచ్చున్నారు. వీటి మరమ్మత్తులు పూర్తయితే 40వేల ఎకరాలు ముంపు బారి నుంచి కాపాడబడతాయన్నారు.

## రైతు శిక్షణా శిబిరం

వ్యవసాయ మార్కెట్ కమిటీ, నెల్లూరు వ్యవసాయ శాఖ సంయుక్తంగా రైతు శిక్షణా శిబిరాన్ని 22, 23తేదీల్లో నిర్వహించాయి. ఉప వ్యవసాయ సంచాలకులు, జి. రంగారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. రైతులు 15శాతం ఖర్చు తగ్గించి, 15శాతం దిగుబడులు పెంచుకోవాలంటే వ్యవసాయ శాస్త్రజ్ఞులు, అధికార్ల సూచనలు పాటించాలన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎస్.శ్రీనివాసన్ (సమగ్ర సస్యరక్షణ), వీరేంద్ర కుమార్‌రెడ్డి ( వరి యాజమాన్య పద్ధతులు), డాక్టర్ ఏ. శీనయ్య (ఖరీఫ్ వరి వంగడాల) గురించి వివరించారు.

## రామకృష్ణ మిషన్‌కు సంబంధం లేదు

రిమాండ్‌లో వున్న ప్రేమానందస్వామికి సహకరించను రామకృష్ణ మిషన్ నుంచి ఏ స్వామి హైదరాబాద్ నుంచి రాలేదని, నెల్లూరు రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి ఎస్వీ నరసింహారావు చెప్పారు. 1997 ఏప్రిల్‌లో చెంగల్పట్టు నుంచి స్వామి విరూపాక్షనంద మాత్రమే నెల్లూరు వచ్చి పోయినట్లు వివరించారు.

## నంది అవార్డు గ్రహీతలకు అభినందన

రాష్ట్ర స్థాయి రంగ స్థల నాటకాల పోటీల్లో విజేతలుగా నిలిచి నంది అవార్డులను తొలిసారిగా అందుకున్న నెల్లూరు కళాకారులు, రూప శిల్పి షరీఫ్, బాలఅన్నమయ్య పాత్రధారి జీవి. అవినాష్‌లను సర్వోదయ కాన్వెంట్‌లో 20తేదీ సన్మానించారు. డిపిఆర్‌ఓ వెంకటరత్నం, పొమ్మిన సుబ్రహ్మణ్యం, పున్నం బసవయ్య, మెజీషియన్ కృష్ణమూర్తి, రూపశిల్పి గోవిందరాజులు, రచయిత బిడ్ నవనాథరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, నెల్లూరు**

O.P. No. 17/99

తాటిపర్తి అనూరాధ, వగైరా

– పిటీషనర్లు

Vs

Nil

– రెస్పాండెంట్లు

**జనరల్ నోటీసు**

లేటు తాటిపర్తి ప్రసాదరావు తాలూకు N.S. సర్టిఫికేటు మొత్తముకు సక్సెషన్ సర్టిఫికేటు కోరుచూ దాఖలు చేసిన పై O.P.లో ఎవరికైనా అక్షేపణలున్న యడల 22.7.99 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యడల యక్సుపార్టీగా తీర్మానించబడును.

యం.కె. శింగరాజు
పిటీషనర్ల అడ్వకేటు


## జిల్లావార్తలు

6వ పేజీ తరువాయి

## ఫ్లయింగ్ ఆఫీసర్‌గా కోడూరు యువకుడు

తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన పల్లూరు శ్యాం ప్రసాద్ భారత వాయుసేన న్యూ ఫ్లయింగ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈ యేడాది డెహ్రాడూన్‌లో నిర్వహించిన సర్వీసెస్ సెలక్షన్ బోర్డ్ గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్ 108 బ్యాచ్‌కు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నికైన యువకుడు శ్యాంప్రసాద్. చిరకాల కోరిక నిజమైనందుకు ప్రసాద్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కావలి క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్

కావలి హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు కందుకూరి వెంకట సత్యనారాయణ అధ్యక్షతన ఇటీవల జరిగాయి. అధ్యక్షునిగా అమరా వెంకటేశ్వర్లు; ఉపాధ్యక్షునిగా కాట వెంకటేశ్వర్లు; కార్యదర్శిగా చలువాది బాలకొండయ్య; సహాయ కార్యదర్శిగా మేమా ప్రకాశరావు; కార్యవర్గ సభ్యులుగా తన్నీరు ప్రభాకరరావు, నల్లూరు సుబ్బారావు, భాస్కరుని సుబ్బారావు, చెన్నా వెంకట సత్యనారాయణ, గాదంశెట్టి శ్రీరాములును సభ్యులు ఎన్నుకొన్నారు.

## కులం కంపు

6వ పేజీ తరువాయి

వర్గ సభ్యుని పేరు కూడా లేదట. దళితులు కావడం వల్ల తమను గృహనిర్మాణ శాఖాధికారులు చిన్నచూపు చూడడం తగదని, ఈ విషయాన్ని పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌కు మండలాధ్యక్షురాలు ఫిర్యాదు చేసింది. ప్రజా ప్రతినిధి అయిన మండలాధ్యక్షురాలిని కులం తక్కువైనంత మాత్రాన ప్రభుత్వాధికారులు ఈ విధంగా చిన్నచూపు చూడటం ఏం న్యాయం?

## కావలి

6వ పేజీ తరువాయి

జనార్ధనరెడ్డిలను కలిసినట్లు తెలిసింది. ఇవన్నీ ఒక ఎత్తయితే కావలి దేశం నాయకుడు వంటేరు వేణుగోపాలరెడ్డి, యానాదిశెట్టిని రహస్యంగా కలవడం మరో పెద్ద పరిణామం. తెలుగుదేశం పార్టీలో చేరి తనకు మద్దతు ప్రకటిస్తే కార్పొరేషన్ పదవి ఇప్పిస్తానని వేణుగోపాలరెడ్డి ప్రతిపాదించినట్లు తెలిసింది. ఈ పరిణామాలన్నింటితో ఖంగుతిన్న యానాదిరెడ్డి యానాదిశెట్టి తన రాజకీయ వారసుడని, తాను దిగిపోయే లోపుగా అతడ్ని ఎమ్మెల్యేను చేస్తానని తన సహజ ధోరణిలో గాలం వేశారు. యానాదిశెట్టి పైకి మాత్రం, యానాదిరెడ్డి తనది, తండ్రి కొడుకుల బంధం అంటూనే లోపాయికారీ రాజకీయాలు చేస్తున్నారు. చాణక్య నీతిని పాటించే 'కలికి' రాజకీయాన్ని యానాదిశెట్టి ఏ విధంగా తీసుకొంటారో, ఏవైపుకు అడుగులేస్తారో అప్పుడే చెప్పలేం.


**కావలెను**

ఒక ప్రముఖ సిమెంటు తయారీ కంపెనీకి మినీ గోడౌను నిర్మాణానికి కోట గ్రామంలో 60 నుండి 65 అంకణాల ఖాళీస్థలం కావలెను. అమ్మదలచినవారు క్రింది అడ్రసుకు వివరములు తెలుపండి

**కృష్ణమూర్తి,** c/o జమీన్‌రైతు
నెల్లూరు 524 001



# హీరా రభసతో నిర్మాత గాబరా

గ్లామర్ హీరోయిన్‌గా హీరాకు తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపువుంది. 'సుందరపాండి' అనే తమిళ సినిమా షూటింగ్‌లో ఆమె నిర్మాతలపై తిరగబడటం మద్రాసులో వార్తల్లోని ముఖ్యాంశమయ్యింది. ఈ

## కాస్ట్యూమ్స్‌పై కస్సుబుస్సు

సినిమా నిర్మాతలు ఒక పాటలో మరీ సెక్సీగా వున్న డ్రెస్ ఇచ్చి వేసుకోమన్నారు. వాటిని ధరించను వచ్చి సెక్సీ డ్యాన్సర్ కూడా అంగీకరించ దట. ఆ డ్రెస్ మార్చమన్నాను. ఒప్పుకోలేదు. అందుకే ఆ పాటను చేయనని మొండికేశానని చెప్పింది. హీరోయిన్లు మోకాళ్లపైకి డ్రెస్ వేసుకొన్నంత మాత్రాన ఇంకా పైకిలేపి వేసుకోమని చెప్పే అధికారం నిర్మాతలకు ఎవరిచ్చారని హీరా గుడ్లురిమింది. కథలో పటిష్టత లేకపోతే కనీసం హీరోయిన్ల అంగసౌష్టవాన్ని చూపయినా సొమ్ము చేసుకోవాలన్నది నిర్మాతల తాపత్రయం. పాపం, హీరాకు ఈ విషయం ఆలస్యంగా తెలిసొచ్చింది. ఈ వ్యవహారం ప్రస్తుతం నిర్మాతల మండలి విచారణలో వుంది.

## రంభను వెక్కిస్తున్నారట

తమిళహీరో కార్తీక్, హాస్యనటుడు గౌండర్‌మణి తనను వెక్కిరిస్తుంటారని గ్లామర్ హీరోయిన్ రంభ చెప్పింది. వీళ్లిద్దరూ నేను కనిపించినప్పుడల్లా, నా మాటలు మిమిక్రీ చేస్తుంటారు. అయినా కోపం రాదు. సినిమా ఫీల్డులో ఆప్యాయత, అనురాగాలు తక్కువగా వుంటాయి. కొందరు మాత్రమే హృదయం విప్పి మాట్లాడుతారు.

# శ్రీహరికి పోలీసు 'సలాం'

పోలీస్ చిత్రం ద్వారా హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీహరి తాను ఎక్కడ కనపడ్డ పోలీసులు సెల్యూట్ కొట్టి మరీ స్వాగతం పలుకుతున్నారని చెప్పాడు. తలకోనలో షూటింగ్‌కుపోతే ఒక పోలీసు నన్ను చూసి స్టిఫ్‌గా నిలబడి సెల్యూట్ చేశాడు. నేను పోలీసు కాదు కదయ్యా అంటే; పోలీస్ చిత్రంలో నిజాయితీగల పోలీస్ ఆఫీసర్‌గా నటించి డిపార్టుమెంట్ గౌరవం పెంచినందుకు ఈ సెల్యూట్ కొట్టినట్లు చెప్పాడు. నంది అవార్డుల ఫంక్షన్ రోజు పబ్లిక్ గార్డెన్స్‌లో 'పోలీసు' వచ్చాడురా అని పోలీసులంతా వలయంలా ఏర్పడి వేదిక వరకు సురక్షితంగా తీసుకవెళ్లినట్లు మెరిసే కళ్లతో వివరించారు.

## హైదరాబాదు సినిమా వార్తలు

# శీను పాత్రకు వెంకటేష్ తెగింపు

'శీను' చిత్రంలో హీరోది ఓ టిపికల్ పాత్ర అని, వేరే ఏ హీరో అయినా ఆ పాత్రను చెయ్యటానికి వెనుకాడతారని హీరో వెంకటేష్ చెప్పారు. మరి మీరెలా చేస్తున్నారని అడగ్గా "అది ప్రేక్షకులు నాపై ఉంచిన నమ్మకంతో చేస్తున్నాను. అంతెందుకు 'రాజా' చిత్రంలో చివరి 20 నిమిషాలు హీరోకి డైలాగ్ ఉండదు. కేవలం ఎక్స్‌ప్రెషన్స్‌తోనే క్యారక్టర్‌ని పండించాలి. ఆ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. అందుకే వారిచ్చిన ఆ ధైర్యంతోనే 'శీను' చిత్రం చేస్తున్నాను" అంటూ వివరించారు వెంకటేష్. దాదాపు టాకీ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పాటల చిత్రీకరణ విదేశాల్లో జరుగుతుంది. ఈ చిత్రాన్ని జులైలో విడుదల చేస్తామని నిర్మాత ఆర్.బి. చౌదరి చెప్పారు. ఈ చిత్రం ద్వారా 'శశి' అనే నూతన దర్శకుడు తెలుగు తెరకు పరిచయ మవుతున్నారు.



రవీంద్ర ఆర్ట్స్ చిత్రంలో ప్రకాష్‌రాజ్, రోజా.

# అందాలు తప్ప, అభినయం అక్కర్లేదా?

అంగాంగ విన్యాసాలతో అన్ని వయస్సులవారి మదిలో గిలిగింతలు పెట్టించే హీరోయిన్ సంఘవి ఒకవైపు అవకాశం ఉన్నంత మేర తన అందాలను తెరపై ఆరబోస్తూనే, మరోవైపు ఇందుకు తెగబాధపడి పోతోందట. భగవంతుడు నాకు కాస్తో కూస్తో అందాన్నిచ్చాడు. కాని దీన్ని ప్రదర్శించే వేషాలే ఎక్కువగా వస్తున్నాయి. నటనా పరంగా నా ప్రతిభను చూపించే అవకాశం ఒకటి అరా తప్పితే రావడం లేదు. నా అందాలను ప్రేక్షకులు ఆస్వాదించడంలో తప్పులేదు. దేవుడిచ్చిన సౌందర్యాన్ని పది మంది వినోదం కోసం చూపించడం సమంజసమే. అయినా అందాలు,

## సంఘవి ఆవేదన

అంగాంగ ప్రదర్శనలకు దూరంగా మంచి నటిగా గుర్తింపు పొందాలన్నదే తన కోరిక అని సంఘవి చెబుతోంది. నేను రిటైర్ అయ్యేలోగా మంచి పాత్ర లొస్తాయా లేదోనని తెగ మథన పడిపోతుందామె. వయస్సు ఉడిగి ఉడుకుతగ్గి, అమ్మ పాత్రలు, అవ్వ పాత్రలు వచ్చే వరకు సంఘవి కోరిక తీరదేమో పాపం!

## ప్రేమికులరోజా విడుదల

నెల్లూరీయుడు ఎ.ఎం.రత్నం నిర్మించిన ప్రేమికులరోజా చిత్రాన్ని జులై 1తేదీ విడుదల చేయడానికి

(కొరవ 19వ పేజీలో)

# విసుగెత్తించిన "నాహృదయంలోనిదురించేచెలి"

### చిత్రసమీక్ష

### గ్రిద్దలూరు గోపాలరావు

"నా హృదయంలో నిదురించే చెలి" - ఈ పేరు వినగానే అలనాడు "ఆరాధన" చిత్రం కోసం శ్రీశ్రీ వ్రాయగా ఘంటసాల పాడిన మధురాతి మధురమైన పాట మన మనసుల్లో మెదలుతుంది. శ్రోతల హృదయాల్లో ఈనాటికీ నిలిచివున్న ఆ పాట చరణాన్ని పేరుగా పెట్టుకొని బాబు, ఎస్.ఎస్. బూరుగుపల్లి, ఎవియస్. ఆదినారాయణ దర్శకత్వంలో చిత్రం నిర్మించాడు.

ఇది ఒక ప్రేమ కథా చిత్రం. ఈ ప్రేమను ఒక విభిన్న రూపంలో చూపాడు దర్శకుడు. చెలికాడి ప్రేమ హృదయాన్ని, ఆ హృదయంలో చెలి నిద్రించిన విధానాన్ని కొంత ఆకర్షణీయంగా చూపబడింది. ప్రేమ ప్రయాణం సజావుగా సాగినా ముగింపు జుగుప్సాకరంగా తయారైంది. చిత్రం ముగింపును పతాక సన్నివేశంగా తీసుకొచ్చి బలంగా నిలిపినప్పుడే ఆ చిత్రం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో ముగింపు చప్పగా తయారైంది. కృత్రిమంగా కూడా వుంది. ప్రియురాలికి తీవ్రమైన జబ్బు చేసి ఇక బ్రతకదు అన్న క్షణంలో ఆమె ఎడబాటును భరించి జీవించలేనన్నట్లు ప్రియుడు ఆమె కంటె ముందు తాను చనిపోయే ఉద్దేశ్యంతో విషం తినటం. అది తెలుసుకున్న ప్రియురాలు షాక్ తినటం. ఆ షాక్‌కు ఆమె జబ్బు బాగు కావటం ఆ వెంటనే డాక్టర్లు విషం తిన్న ప్రియుణ్ణి మందులతో బ్రతికించటం, ఇదీ చిత్రం ముగింపు. వాస్తవికత లోపించి, పతాక స్థాయి అందుకోలేని ఈ ముగింపు మొత్తం చిత్రాన్ని దెబ్బతీసింది.

కథ చిన్నది. తనకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోమని బుజ్జి (నవీన్)కి తండ్రి (చలపతిరావు) అతని తల్లి (సుధ) చెప్తారు. ఇదే సందనుకొని తనతో కాలేజీలో చదువుతున్న మినీ (లైలా) అమ్మాయిని ప్రేమిస్తాడు. ఉన్నట్టుండి ఆమెకు తీవ్రంగా జబ్బు చేస్తుంది. డాక్టర్ వృత్తిలో

కొరవ 16వ పేజీలో


కేవలం రూ.200/- లకే "ఇండికా" కారును గెల్చుకోండి
6 లక్షల విలువగల బహుమతులు గెలుపొందండి
VIMAL
మిల్లేనియమ్ స్పెషల్ ఆఫర్
కళ్యాణోత్సవ్
జూన్ 30 వరకు మాత్రమే
ఈ అవకాశం మా ఓన్లీ విమల్ షోరూమ్‌లో మాత్రమే
బంపర్ డ్రా
ఇక కొద్ది రోజులు మాత్రమే
డ్రా తేది : 30-6-99
త్వరపడండి అదృష్టవంతులు మీరేకావచ్చు
టాటా ఇండికా కారు
ఎన్నెన్నో గొప్ప బహుమతులు
VIMAL ఓన్లీ విమల్ మిల్స్ షోరూమ్
ఉదయాంజలి, ట్రంకురోడ్డు, నెల్లూరు - 524 001. ఫోన్ : 320257, 311090.

Single Branch : Limited Strength — SUPERB COACHING — EXCELLENT RESULTS

# రత్నం జూనియర్ కాలేజి

14/46-ఎ, హరనాథపురం, నెల్లూరు - 3. ఫోన్స్ : 37553, 37563, 321323, 321332.

'99 ఇంటర్‌లో రాష్ట్రస్థాయిలో **ఒకే బ్రాంచినుండి** అద్భుత స్థాయిలో మహాద్భుత ఫలితాలు సాధించిన మా విద్యార్థి 'రత్నా'లకు మా హార్దిక శుభాకాంక్షలు

★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ M.P.C. ★ ★Bi.P.C. ★Bi.P.C. ★Bi.P.C.★

Marks **970**



T.Siva Kumar
H.T.No. 7211212

Marks **969**



Sk.Mahaboob Basha
H.T.No. 7211506

Marks **960**

EAMCET 18 Rank — I.I.T. 19 Rank



K.V.Krishna Prasad
H.T.No. 7211318

Marks **961**



S.Pavani
H.T.No. 7211135

★ 1999 సంవత్సరంలో ఒకే బ్రాంచినుండి నిన్న... ఎంసెట్ మెడికల్ రాష్ట్రస్థాయి **7** వ ర్యాంకు ఇంజనీరింగ్‌లో **18** వ ర్యాంకు, నేడు... ఇంటర్మీడియట్ ఎం.పి.సి., బై.పి.సి. గ్రూపులలో రాష్ట్రస్థాయిలో అత్యధిక శాతం మార్కులతో విజయ శిఖరాలు చేరుకున్నారు మా ప్రియతమ విద్యార్థులు.

★ రత్నం విద్యా సంస్థల కీర్తి కిరీటంలో చేరిన మరో కలికితురాయి ఈ తాజా విజయం

★ ఉన్నత విద్యా బోధనకు, ఉత్తమ శిక్షణకు, వ్యక్తిగత శ్రద్ధకు మరో నిదర్శనం ఈ అద్భుత విజయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మొదటిసారిగా విద్యా రంగంలో ప్రతిభా పాటవాలను ప్రోత్సహించే విశిష్ట పథకం 'ప్రతిభ' ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంటర్మీడియట్ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ఆ పథకానికి అర్హులైన మా విద్యార్థులకు శుభాకాంక్షలు.

## 2000 ఎంసెట్ లాంగ్‌టర్మ్ కోచింగ్ అడ్మిషన్లు 9-6-99 నుండి ప్రారంభమయినవి

మొదటి బ్యాచ్ క్లాసులు ప్రారంభం : 9-7-99 | రెండవ బ్యాచ్ క్లాసులు ప్రారంభం : 9-9-99

☆ SPECIAL INTENSIVE MERIT BATCH FROM 9-7-99 TILL EAMCET-2000
☆ INTENSIVE LONG TERM BATCH FROM 9-7-99 TILL EAMCET-2000

గమనిక: ☆ 1999 ఎంసెట్ మెడికల్ నందు 2000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు హాస్టల్ వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును.
☆ 1999 ఇంజనీరింగ్ నందు 6000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు హాస్టల్ వసతితో ఉచిత శిక్షణ ఇవ్వబడును. ☆ మెరిట్ బ్యాచ్‌లో చేరే విద్యార్థులు వారి ఎంసెట్ ఒరిజినల్ ర్యాంక్ కార్డ్, ఇంటర్ మార్క్స్ మెమో, టి.సి., కాండక్ట్ సర్టిఫికెట్‌లతో హాజరు కావలెను.

2000 ఎంసెట్ లాంగ్‌టర్మ్ సీటు కావలసినవారు రూ. 1000/- D. D. లేదా M.O. పంపి సీటు రిజర్వు చేసుకొనవలెను.

Please send Rs. 25/- for Prospectus and Application

★ RATNAM COACHING CENTRE FOR GIRLS, Ph No. 335858, 321818 | ★ RATNAM COACHING CENTRE FOR BOYS, Ph No. 325473, 336767,

కె.పద్మావతీ రత్నం,
డైరెక్టర్

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 327354. Offset Printing at Aruna Graphics, Nellore